
సీఎం కేసీఆర్‌కు బతుకమ్మతో స్వాగతం పలుకుతున్న మహిళ

జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రిలో జరిగిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు తరలివచ్చిన అశేష జనవాహిని


ప్రజా ఆశీర్వాద సభకు ద్విచక్ర వాహనంపై వస్తున్న విప్ బాల్క సుమన్

# జన ఉప్పెన

## చెన్నూర్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ' గ్రాండ్ సక్సెస్

- వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు
- కిటకిటలాడిన సభా ప్రాంగణం.. గులాబీమయమైన పట్టణం
- ఆటాపాటలతో హోరెత్తించిన కళాకారులు
- సీఎం రాకతో శ్రేణుల్లో నూతనోత్సాహం

**మందమర్రిలో మంగళవారం** నిర్వహించిన చెన్నూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. చెన్నూర్, కోటపల్లి, జైపూర్, భీమారం మండలాల నుంచి ప్రజలు, శ్రేణులు ఉప్పెనలా తరలిరాగా, సభా ప్రాంగణం జన జాతరను తలపించింది. కటౌట్‌లు.. జెండాలు.. ఫ్లెక్సీలతో పట్టణం గులాబీమయమైంది. 40 వేల కుర్చీలు ఏర్పాటు చేస్తే.. అవి సరిపోక టెంట్ల కింద, గ్రౌండ్ చుట్టుపక్కల.. చెట్ల కింద నిల్చోవాల్సి వచ్చింది. ఉదయం 10 గంటల నుంచే జనాల రాక మొదలుకాగా.. ఒంటి గంటకు సభా ప్రాంగణం కిటకిటలాడింది. సీఎం కేసీఆర్ వేదికపైకి రాగానే.. జనం చూసేందుకు ఎగబడ్డారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు ఉత్సాహంతో విజిల్స్ వేస్తూ.. కేరింతలు కొట్టారు. రైతుబంధు కావాలా.. 24 గంటల కరెంట్ కావాలా.. ధరణి ఉండాలా.. వద్దా అని అడగ్గానే అందరూ కావాలంటూ చేతులెత్తి మద్దతు తెలిపారు. ఎలక్షన్లలో పార్టీలు మారి సూట్ కేసులతో వచ్చే వాడు కావాలా.. అభివృద్ధి చేసే సుమన్‌లాంటి వాడు కావాలా.. అని కేసీఆర్ ప్రశ్నించినప్పుడు సుమనే కావాలని అద్భుతమైన స్పందన వచ్చింది. సుమన్ నా ఇంట్లో ఉంటడు, నా బిడ్డ లాంటోడు.. భారీ మెజార్టీతో గెలిపించాలి.. అనగానే సభా ప్రాంగణం హోరెత్తిపోయింది. ఇక రచయిత, గాయకుడు మిట్టపల్లి సురేందర్, గాయని మధుప్రియ, కళాకారులు ఆటాపాటలతో హోరెత్తించారు. గులాబీల జెండలమ్మా అనే పాటపై.. యువతీయువకులు కండువాలు ఊపుతూ.. నృత్యం చేస్తూ జోష్ నింపారు. జన ప్రభంజనాన్ని చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ గెలుపు దాదాపు ఖాయమని స్పష్టమైంది.

**- కోటపల్లి, నవంబర్ 7**


మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్

ప్రజా ఆశీర్వాద సభకు భారీ ర్యాలీగా వస్తున్న జనం


మందమర్రి సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సుమన్, ప్రజాప్రతినిధులు





కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాజీ మంత్రి బోడ జనార్దన్, కాంగ్రెస్ నాయకులు రాజా రమేశ్, వైఎస్ఆర్‌టీపీ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, బీజేపీ నాయకులు పత్తి శ్రీనివాస్


సభా వేదికపై బోడ జనార్దన్, అరవిందరెడ్డి